# WORLD WETLANDS DAY

# 2 FEBRUARY 2019



## Wetlands and Climate Change

World Wetlands Day is observed every year on 2 February to raise public awareness about the importance and value of wetlands. This day marks the date of the adoption of the intergovernmental treaty, The Convention on Wetlands popularly known as Ramsar Convention on 2 February 1971, in the Iranian city of Ramsar. The treaty provides the framework for the conservation and wise use of wetlands and their resources.

Wetlands are distinct ecosystems that are inundated by water, either permanently or seasonally, with a characteristic vegetation of aquatic plants. These are the most biologically diverse of all ecosystems and occur naturally on every continent in the forms of swamp, marsh, bog, and fen. They can be with freshwater, brackish, or saltwater and either tidal or non-tidal.

Wetlands play a number of functions including water storage, ground water recharge, processing of carbon and other nutrients, water purification, pollution control, nutrient recycling, soil formation, climate regulation, erosion control, regulation/ moderation of extreme flooding and drought events, the provisioning of food and freshwater and stabilization of shorelines. In many parts of the world they play a crucial role in sustainable human development.

The rate of loss of freshwater biodiversity (1970-2000) was almost double that of marine and terrestrial biomes. Climate change will have an impact upon all of these services. The UN Millennium Ecosystem Assessment determined that environmental degradation is more prominent within wetland systems than any other ecosystem on Earth.

India, Lakes like Kolleru, Chilika, Puliakat, estuarine ecosystems like sunder bans Coringa etc. and thousands of other small to big wetlands on the coast and inland are facing the severe challenges from encroachments, pollution, destruction etc. Their ecosystem services are ignored in the rush to make quick profits. Council for Green Revolution (CGR) 9 year old environmental organization and its partner organizations expresses deep concern over the decline of our wetlands and call for action on this occasion









### Save our wetlands-What You can do

- *Pledge to protect wetlands*
- *Raise awareness of water-wetland-biodiversity, sustainable development linkages*
- *Network and rehabilitate wetland*
- *Engineer responses to climate change with nature as our ally*
- *Send policy insights to the concerned policy makers*
- *Encourage others to be part of wetland conservation*

*For many of us, water simply flows from a faucet, and we think little about it beyond this point of contact. We have lost a sense of respect for the wild river, for the complex workings of a wetland, for the intricate web of life that water supports.*
- Sandra Postel, environmentalist

## About CGR

Council for Green Revolution (CGR), environmental organization was founded on 22 April 2010. For the last 8 years, CGR has facilitated planting 3.2 million saplings, involving 10, 21,669 school children from 3,538 schools in Telangana and AP. Towards conservation of Eastern Ghats, CGR so far organized 3 regional and 2 national conferences and bringing forth an environmental outlook on these hills. CGR paved a way for sustainable development of Silarpalli into a green village. CGR is in developing Earth Centre, a world class environmental and research institution. Telangana Government awarded CGR with Harithamitra Award for 2016 &' 17 and Capital Foundation Society recognized the organization with Justice Kuldeep Singh National Award.

Council for Green Revolution: 1448, Street No.17, Banjara Green Colony, Road No.12, Banjara Hills, Hyderabad – 500034.
contact@cgrindia.org / greenrevolutionap@gmail.com, 9676957000 / 9676957666, www.cgrindia.org

# ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం

## 2 ఫిబ్రవరి 2019




## చిత్తడి నేలలు - వాతావరణ మార్పులు

గత 4 దశాబ్దాలుగా ప్రతిఏటా ఫిబ్రవరి 2వ తేదీన ప్రపంచ చిత్తడి నేలల దినోత్సవం జరపబడుతున్నది. పర్యావరణ సమతుల్యత, మానవాభివృద్ధికి చిత్తడినేలల ఆవశ్యకతను తెలియజేస్తూ ఈ విశిష్ట జీవావరణ వ్యవస్థల పరిరక్షణకు సమాజాన్ని చైతన్యపరిచేందుకు ఈ కార్యక్రమాన్ని వివిధ రూపాలలో ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. భూగోళంపై చిత్తడి నేలలు వివిధ జీవజాతులకు ఆవాసమిస్తూ ఆయా ప్రాంతాల జల, జీవ, పర్యావరణ సమతూకాన్ని కాపాడుతూ అనేక విధాలుగా ఉపయుక్తమైన ఇతర ఆవరణ వ్యవస్థలకన్నా అత్యంత జీవవైవిధ్యం కలిగిన సహజ ప్రాకృతిక వ్యవస్థలుగా గుర్తించబడ్డాయి. చిత్తడినేలలు మంచినీటి, ఉప్పునీటివైనా కావొచ్చు. చిన్నవిగాని, పెద్దవిగాని కావొచ్చు, సరస్సులు, మడ అడవులు, నదీ ముఖ ద్వార మరియు సుందర్‌బన్స్, కోరింగా వంటి నదీ ముఖద్వార మడ అడవులు, చిన్నా పెద్దా, వేలాది తీరప్రాంత చిత్తడినేలలు వివిధ రూపాల పర్యావరణ విధ్వంసాలకు గురిఅవుతున్నాయి. చిత్తడినేలల ఆక్రమణ, కాలుష్యం, ఈ నేలలకు నీటిని తీసుకువచ్చే నదులు, వాగులు, వంకల క్షీణత కారణంగా అనేక విపరిణామాలు ఎదురవుతున్నాయి.

గత 9 సంవత్సరాలుగా వివిధ మార్గాలలో పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్న సి.జి.ఆర్ సంస్థ చిత్తడినేలల పరిరక్షణకోసం కృషిని విస్తృత పరచాలని నిర్ణయించి, ఈ విషయాలను అందరితో పంచుకుంటున్నది. సమస్త సమాజం ఈ వైపు దృష్టి సారించాలని, చిత్తడినేలలను ఎల్లవేళలా సంరక్షించి రాబోయే తరాలకు ఈ సహజ ప్రాకృతిక వారసత్వ సంపదను అందించాలని పిలుపునిస్తున్నది.









ప్రాంతాలు కావొచ్చు. తీరప్రాంత జీలలు కావొచ్చు. ఏ రూపానివైనా ఈ చిత్తడి నేలలు అందించే ప్రయోజనాలు అపరిమితంగా ఉన్నాయి. నీరు, ఆహారం, నేల సారాన్ని వాతావరణ సమతుల్యత, వరదలు, కరువుల నుండి రక్షణ, సముద్ర తీరం కోతకు గురికాకుండా రక్షించడం వంటివి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో అనాదిగా కోట్లాదిమందికి జీవన ఆధారంగా ఉండి, సుస్థిరాభివృద్ధికి అత్యంత ఆవశ్యకమైన చిత్తడినేలల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించి పరిరక్షించాల్సిన అవసరం ఉంది.

ప్రస్తుత కాలంలో జనాభా పెరుగుదల, మితిమీరిన సహజ వనరుల వినియోగం, మరియు వివిధ రకాల దుష్పరిమాణాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా చిత్తడినేలలు క్షీణదశకు చేరుకుంటున్నాయి. చిత్తడినేలలలో జీవ వైవిధ్యం తరుగుదల (1970-2000) భూమిపైన ఇతర జీవావరణ వ్యవస్థలకన్నా రెట్టింపుగా ఉండడం ఆందోళన కలిగించే విషయం. ముంచుకొస్తున్న వాతావరణ మార్పుల కారణంగా చిత్తడినేలలు ఎదుర్కోబోయే సవాళ్లు మరింతగా ఉంటాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

భారతదేశంలోని వేలాది చిత్తడినేలలు క్షీణదశకు చేరుకుంటున్నాయి. చిలికా, కొల్లేరు, పులికాట్ వంటి సరస్సులు

### చిత్తడి నేలల పరిరక్షణ మనందరి బాధ్యత

* చిత్తడినేలల పరిరక్షణకు ప్రతిజ్ఞ పూనుదాం .
* నీరు, చిత్తడినేలలు, జీవావరణం , మానవ సంక్షేమం మధ్యగల అవినాభావ సంబంధాన్ని బహుముఖాలుగా విస్తృతపరుద్దాం.
* సమాజంలో అందరిని ఒక తాటిపైకి తెచ్చి చిత్తడినేలల పరిరక్షణకు, పునరుద్ధరణకు కృషిచేద్దాం.
* మారుతున్న వాతావరణ, పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రకృతి ని మన బంధువుగా భావిస్తూ జీవన విధానాన్ని అభివృద్ధి పథాన్ని ఏర్పరుచుకుందాం .
* చిత్తడినేలల పరిరక్షణకు అవసరమైన సలహాలు, విధానపరమైన సూచనలు సంబంధిత విధానకర్తలతో పంచుకుందాం .
* అనేక మందిని చిత్తడినేలల పరిరక్షణకు ప్రోత్సహిద్దాం, ఉత్సాహపరుద్దాం.

## కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సి.జి.ఆర్)

సి.జి.ఆర్ సంస్థ 22 ఏప్రిల్ 2010 నాడు ప్రారంభించబడి, పర్యావరణ పరిరక్షణకు, సుస్థిరాభివృద్ధి కొరకు కృషి చేస్తున్నది. సి.జి.ఆర్ సంస్థ గడచిన 8 సంవత్సరాల్లో 32,90,512 మొక్కలను 10,21,663 మంది పాఠశాల విద్యార్థుల భాగస్వామ్యంతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో నాటించడం జరిగింది. తూర్పుకనుమల పరిరక్షణ కోసం 3 ప్రాంతీయ, 2 జాతీయ సదస్సులను నిర్వహించి ఒక సమగ్ర నివేదికను రూపొందించింది. సిలార్‌పల్లి అనే గ్రామాన్ని సుస్థిర హరిత గ్రామంగా తీర్చిదిద్దుతున్నది. హైదరాబాద్‌కు చేరువలో అంతర్జాతీయ స్థాయి పర్యావరణ శిక్షణ, పరిశోధన సంస్థను నెలకొల్పుతున్నది. తెలంగాణ ప్రభుత్వంచే 2016 మరియు 2017 సం.లలో హరిత మిత్ర పురస్కారాన్ని అందుకున్నది. 2016సం.లో క్యాపిటల్ ఫౌండేషన్ ఢిల్లీ వారిచే జస్టిస్. కుల్‌దీప్ సింగ్ జాతీయ పురస్కారాన్ని అందుకున్నది.


Council for Green Revolution: 1448, Street No.17, Banjara Green Colony, Road No.12, Banjara Hills, Hyderabad – 500034.
contact@cgrindia.org / greenrevolutionap@gmail.com, 9676957000 / 9676957666, www.cgrindia.org